ఎస్‌జీటీ ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనను జిల్లా విద్యాశాఖ చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం తొలిరోజు ఎస్‌జీటీ పోస్టులకు 1:3 ప్రకారం అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో తొలిరోజు 56 మంది అభ్యర్థుల పత్రాలను పరిశీలన చేపట్టినట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు. ఎస్జీటీ తెలుగు మీడియంలో 125 పోస్టులకు 1:3 ప్రకారం 354మంది, ఎస్జీటీ ఉర్దూ మీడియంలో 16పోస్టులకు 19మంది అభ్యర్థులను పిలిచారు. తెలుగు మీడియంలో 50మంది, ఉర్దూ మీడియంలో 6 మంది అభ్యర్థులు సర్టిఫికెట్లను పరిశీలింపజేసుకున్నారు. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందన్నారు. సర్టిఫికెట్ల పరిశీలనకు వచ్చే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటుగా రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో రావాలని డీఈవో పేర్కొన్నారు. గురువారం ఉంచి స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికై 1:3 ప్రకారం అభ్యర్థుల ఫోన్లకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమాచారం అందిన అభ్యర్థులు సర్టిఫికెట్లతో రావాలని ఆయన తెలిపారు.

సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారులు

ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇవ్వాలి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ఇచ్చిన రూ.12వేల భృతి వెంటనే ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కుమ్మెర ఆటో స్టాండ్ వద్ద ఆటో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆటో కార్మికులను ఆదుకోవాలన్నారు. ఎన్నికల హామీ మేరకు సంవత్సరానికి ఆటోడ్రైవర్లకు 12వేలు ఇవ్వాలని, కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాదబీమాను రూ.10లక్షలకు పెంచాలని, 2019 మోటార్ వాహన చట్టాలను రద్దు చేయాలని, అర్హులైన డ్రైవర్లకు ఇందిరమ్మ ఇండ్లు, 60ఏండ్లు దాటిన డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆంజనేయులు, శ్రీనివాసులు, రజాక్, భీమయ్య, బంగారయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సుదర్శన్ రావు స్మృతి సంచిక ఆవిష్కరణ

పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : స్వాతంత్ర్య సమర యోధుడు, దివంగత పెంటమరాజు సుదర్శన్ రావు జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతికవేదిక ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత రమేశ్‌బాబు సంపాదకత్వంలో సుదర్శన్‌రావు – మన గాంధీ స్మారక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధేయవాది జీవీ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సుదర్శన్‌రావు జాతీయోన్నత పాఠశాల కార్యదర్శిగా, శ్రీపురం సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ తొలిచైర్మన్‌గా, హరిజన సేవా అధ్యక్షులుగా కులనిర్మూలన వాదిగానూ ఎన్నో సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు హకీంమురళి, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు రాఘవచారి, అబ్దుల్లాఖాన్, వార్డెన్ చెన్నయ్య, జెట్టి ధర్మరాజు, నిరంజన్, కందికొండగీత, రాంచందర్‌రావు, భాస్కర్‌రావు, శరత్‌బాపూజీ, వహీద్‌ఖాన్, సమన్వయకర్త వనపట్ల సుబ్బయ్య, మోహన్, ఎదిరేపల్లి కాశన్న, మహ్మద్ ఖాజ, జయప్రకాశ్, విజయ్‌కాంత్, పార్థసారథి, గోపీకృష్ణ, అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నినాదాలు చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆసంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎస్సీకాంప్లెక్స్ దగ్గర సంఘం జెండాను జిల్లానాయకులు బక్క కృష్ణా ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు కాశన్న మాట్లాడుతూ ఆత్మగౌరవం, సమానత్వం, కులనిర్మూలన లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, బంగారయ్య, సూర్యనారాయణ పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌ను అభివృద్ధి చేస్తా

- **ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి**

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని 24 వార్డుల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పట్టణంలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను వచ్చే నవరాత్రి నాటికి పూర్తి చేస్తానన్నారు. అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. రాజకీయాలు చేసేందుకు సమయం కాదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిజాం, రాజ్‌కుమార్‌రెడ్డి, సునేంద్ర, పద్మ, మాజీ ఎంపీటీసీ రమణారావు, సలీం పాల్గొన్నారు.

మెడిసిన్‌లో మెరిసిన విద్యార్థులు

చారకొండ, అక్టోబర్ 2 : మండల కేంద్రంతో పాటు సిరుసనగండ్లలో ఇద్దరూ ఆడబిడ్డలు మెడిసిన్‌లో సీటు సాధించారు. చారకొండకు చెందిన వీరబొమ్మ రాధ, శ్రీధర్ కుమార్తె తన్మయిశ్రీ నీట్ పరీక్షలో 545 మార్కులు సాధించి, జయశంకర్ భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీటువచ్చింది. అదేవిధంగా సిరుసనగండ్లకు చెందిన శారధ, శ్రీనివాస్ కుమార్తె ప్రవళిక నీట్‌పరీక్షలో 592 మార్కులు సాధించి నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, VALLAPUREDDY LAXMAMMA, R/o. 20-52/6, Teachers Colony, Achampet, Nagarkurnool, TS-509 375. I Changed My Name as VALLAPUREDDY LAXMI, W/o. Vallapureddy Venkat Reddy.
NT-338857

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

అచ్చంపేటలో గాంధీజయంతి వేడుకల్లో పాల్గొన్న క్లాస్‌మేట్ క్లబ్ ప్రతినిధులు

అమ్రాబాద్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఉద్యోగులు


లింగాలలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మున్సిపల్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్‌చైర్మన్ ఎడ్మసత్యం

ఘనంగా గాంధీ జయంతి

- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, జిల్లా అధికారులు
- దవాఖానల్లో స్వీట్లు, పండ్లు పంపిణీ

జిల్లాలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ పార్టీ కార్యాలయాల్లో, వాడవాడల్లో గాంధీజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. గాంధీపార్క్‌లో కలెక్టర్ సంతోష్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్‌శాస్త్రి జయంతిని నిర్వహించారు. ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు అలాగే కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, వెల్దండలో మాజీఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, నాగర్‌కర్నూల్‌లో రాజేశ్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని చేసిన సేవలను కొనియాడారు.

- నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ

జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ఎస్పీ కార్యాలయంలో..

నాగర్‌కర్నూల్‌లో రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో

నాగర్‌కర్నూల్ : బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో


వెల్దండలో మహాత్మాగాంధీకి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి దవాఖానలో గాంధీ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

ఊర్కొండలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన నాయకులు

తిమ్మాజిపేటలో గాంధీవిగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పెంట్లవెల్లిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు.

కోడేరులో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో

వంగూరు :సర్వారెడ్డిపల్లి తండాలో..

చారకొండలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దేవీశరన్నవరాత్రులకు ముస్తాబవుతున్న మండపాలు

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 2 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంటేనే తొమ్మిది రోజుల పండగ. నవరాత్రి ఉత్సవాల కోసం దాదాపు వారం పది రోజుల ముందుగానే సందడి ప్రారంభమైంది. గతంలో పట్టణాలకు మాత్రమే పరిమితమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఇపుడు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి నవరాత్రుల పాటు పూజలు చేయడం ఆనవాయతీగా వస్తోంది. అమ్మవారిని ప్రతిష్టించి వీధిలోని ప్రజలు, గ్రామస్థులు నిత్యం రాత్రివేళల్లో పూజలు, భజనలు చేయడం సంప్రదాయంగా వస్తోంది. నవరాత్రులపాటు పూజలు చేసి అనంతరం అమ్మవారిని ఘనంగా నిమజ్జనం చేస్తుంటారు. మండలంలోని మార్చాల, తర్నికల్, తోటపల్లి, సంజాపూర్‌లో పాటు పలుగ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

వివిధ ఆకృతులలో మండపాలు

గతంలో పెద్ద పెద్ద నగరాల్లో, పట్టణాల మాదిరిగా దేవీశరన్నవ రాత్రుల సందర్భంగా అందమైన మండపాలు, ఇప్పుడు మెల్లమెల్లగా గ్రామాలకు చేరుతున్నాయి.

నేటి నుంచి దీక్షలు..

దేవి నవరాత్రులను పురస్కరించి చుట్టు గ్రామాలకు చెందిన భక్తులు భవానీ దీక్షలు స్వీకరించి నిత్యంఉదయం సాయంత్రంవేళలో పూజలు నిర్వహిస్తారు. ప్రతినిత్యం అమ్మవారిని ఒక్కోఅలంకారంలో పూజలు నిర్వహిస్తారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, అక్టోబర్ 2 : మండలంలోని ఆయాగ్రామాల్లో ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. మండపాలు వివిధ ఆకారంలో అలంకారాలతో అమ్మవారి పూజలు సిద్ధమవుతున్నాయి.

కల్వకుర్తి పట్టణంలో దేవీ నవరాత్రులకు ఏర్పాటు చేసిన మండపం

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 2 : మండలంలోని మార్చాలలో గ్రంథాలయానికి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సీతయ్య చారి జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు బుధవారం పుస్తకాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు సీతయ్య చారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

బీఎస్పీ నూతన అధ్యక్షుడిగా రాంచందర్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : నాగర్‌కర్నూల్ జిల్లా బీఎస్పీ నూతన అధ్యక్షుడిగా రాంచందర్ నియమితులైనట్లు బీఎస్పీ నేత పృథ్వీరాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన రాంచందర్ న్యాయవాదిగా, పూలే అంబేద్కర్ జాతర మాజీ అధ్యక్షుడిగా, బీఎస్పీలో సీనియర్ నాయకుడిగా పని చేస్తున్నారన్నారు. పార్టీ సేవలను మరింత విస్తృతం చేసేందుకు రాంచందర్‌ను జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు ఆయన తెలిపారు.

బాధిత కుటుంబాలను పరామర్శ

కల్వకుర్తి, అక్టోబర్ 2 : పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న సూర్యలత కాటన్‌మిల్లు కార్మికురాలు వెంకటమ్మ, హనుమాన్‌నగర్‌కు చెందిన రామస్వామి కుటుంబాలను బుధవారం కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, సూర్యలత కాటన్‌మిల్లు కార్మికసంఘం అధ్యక్షుడు సూర్యప్రకాశ్‌రావు పరామర్శించారు. వెంకటమ్మ భర్త వాసు, ఆనారోగ్యంతో రామస్వామి యాదవ్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం బాధిత కుటుంబాలను ఓదార్చి వెంకటమ్మ కుటుంబానికి రూ.10వేలు, రామస్వామి కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీచైర్మన్ శ్రీశైలం, మనోహర్‌రెడ్డి, వినోద్, నాగేశ్‌గౌడ్, చందు ఉన్నారు.

పోస్టాఫీస్.. బస్సుసౌకర్యం కల్పించాలి

తిమ్మాజిపేట, అక్టోబర్ 2 : మండలంలోని బాజీపూర్‌కు పోస్టాఫీస్ బస్సు సౌకర్యం కల్పించాలని బీఎంపీ పార్టీ మండల ఇన్‌చార్జ్ గడ్డం విజయ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గ్రామంలో సమావేశాన్ని నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పోస్టాఫీస్ లేకపోవడంతో ఆసరా పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు బిజినేపల్లి మండలంలోని వెల్గొండకు కాలినడక వెళ్లాల్సి వస్తుందన్నారు. దీంతో పాటు బస్సుసౌకర్యం లేక విద్యార్థులు, గ్రామస్థులు 4 కిలోమీటర్లు నడిచి వట్టెం చేరుకుంటున్నారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే వీటిని ఏర్పాటు చేయాలన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న మాజీ ఎంపీటీసీ

పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 2 : మండల కేంద్రంలో గత కొన్నేండ్లుగా అనారోగ్యం ఉన్న పూసలివెంకమ్మ బుధవారం మృతి చెందటంతో పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ నరసింహా మానవత్వం చాటి అంత్యక్రియలు చేయించారు. ఆయన గ్రామ పంచాయతీ కార్మికులచే దహన సంస్కారాలు చేయడంపై గ్రామస్తులు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎల్లయ్య శివ శంకర్ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

అప్పాజిపల్లిలో మహాచండీ హోమం

తిమ్మాజిపేట, అక్టోబర్ 2 : మండలంలోని అప్పాజిపల్లిలోని లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో మహాలయ అమావాస్య సందర్భంగా బుధవారం మహా చండీ హోమం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు కృష్ణమూర్తి హోమం నిర్వహించారు. ఉదయం ప్రారంభమై మధ్యాహ్నానికి ముగిసింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

7నుంచి సదరం క్యాంపులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : ఈనెల 7వ తేదీ నుంచి 29వ తేదీవరకు సదరం క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖాధికారి చిన్న ఓబులేసు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులకు వచ్చే ప్రజలు ఈనెల 3వతేదీ నుంచి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. ఇలా బుక్‌చేసుకున్న దివ్యాంగులకు 8,15,22,29 తేదీల్లో, 16,23 తేదీల్లో వినికిడిలోపం ఉన్న వారికు, 7, 23 తేదీల్లో కంటిచూపులోపం ఉన్న ప్రజలకు జిల్లా దవాఖానలో నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

ఇసుకట్రాక్టర్ల పట్టివేత

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : తెలకపల్లిలో అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ తెలిపారు. మండల సమీపంలోని దాసర్లపల్లి శివారులో దుందుభీ వాగునుంచి రాకొండ మీదుగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. తనిఖీలు నిర్వహించగా 3ట్రాక్టర్లను పోలీసు స్టేషన్‌కు తరలించుకుని, కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 2 : పట్టణంలోని గాంధీనగర్‌లో ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన వాసు కుటుంబ సభ్యులకు బుధవారం బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మధు కాలనీవాసులతో కలిసి ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15వేల ఆర్థిక సాయం అందించారు.

అప్పాజిపల్లిలో బతుకమ్మ సంబురాలు

బతుకమ్మతో వస్తున్న మహిళలు

తిమ్మాజిపేట, అక్టోబర్ 2 : మండలంలో బతుకమ్మ సంబురాలు ప్రారంభమయ్యాయి. బుధవారం అప్పాజిపల్లిలో ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలను నిర్వహించారు. ఇంటింటి నుంచి బతుకమ్మలతో వచ్చిన మహిళలు విశ్వనాథ ఆలయం వద్ద బతుకమ్మలను పేర్చి సంప్రదాయపాటలతో బతుకమ్మలను వేశారు. సాయంత్రం నుంచి రాత్రివరకు పాటలతో యువతులు, మహిళలు ఆడి, పాడారు. ఈ సందర్భంగా గ్రామ, మాజీసర్పంచ్‌లు తిరుపతమ్మ, మంజుల, తదితరులు బతుకమ్మలతో వచ్చి ఆడిపాడారు.

కేసుపెండింగ్‌లో ఉండగా భూ బదలాయింపు

- **రెవెన్యూ అధికారులపై బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు**

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 2 : జిల్లా కోర్టు ,హైకోర్టులో గత 15 ఏండ్లుగా భూమికి సంబంధించిన కేసు పెండింగ్‌లో ఉండగా రెవెన్యూ అధికారులు అక్రమంగా భూమిని బదాలయించారని కలెక్టర్ సంతోష్‌కు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఐనోల్ గ్రామానికి చెందిన ఆర్.నర్సిం హరిడ్డి, వెంకటేశ్వర్ రెడ్డిలకు చెందిన భూమి వంశపారంపర్యంగా కలిగిన ఆస్తి లంకాల నాయకమ్మ పేరుపై పాత ఆర్‌వో ఆఫ్ 1954–55 నుంచి 1987–88 ఉండగా కూతురు సరస్వతమ్మకు తెలియకుండా రెవెన్యూ అధికారులు రికార్డులలో అక్రమంగా అవకతవకలకు గ్రామానికి చెందిన నలుగురిపై భూమిని బదాలయించారని ఆరోపించారు. ఈ ఆస్తిపై జిల్లా కోర్టులో ఓ ఎస్ నంబర్ 22/2017, హైకోర్టు సీఆర్‌పీ నెం. 2765 కేసు పెండింగ్‌లో ఉండగా నలుగురు వ్యక్తులు, అచ్చంపేట తాసీల్దార్, ఆర్డీవోలు కేసును తప్పుదోవ పట్టించి స్లాట్‌బుక్ చేసుకొని మార్పులు, చేర్పులు చేసి పాసుబుక్కులు పొందారని ఆరోపించారు. ఈ భూములకు సంబంధించి కోర్టులో పార్టిషన్ నడుస్తూ ఉందన్నారు. ఈ సర్వే నెంబర్లు యథాతథంగా ఉంచి మార్పులు అయినవి మార్చి సరిచేయగలరని భూమికి సంబంధించి మార్పులు చేర్పులకు పాల్పడిన వారిపై తగుచర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ భూమి విషయమై అచ్చంపేట ఆర్డీవో మాధవి వివరణ పోన్ సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

కానిస్టేబుల్ సస్పెండ్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 2 : నాగర్‌కర్నూల్‌లో ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్లు సీఐ కనకయ్య తెలిపారు. ఇటీవల ఓ జంటపై ఫొటోలు తీసి బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలతో బ్లూకోర్టు కానిస్టేబుళ్లు చిన్నా, రాంచందర్‌లను సస్పెండ్ చేశారన్నారు. అయితే తనకు ఈ సంఘటనతో సంబంధం లేదని చిన్నా అనే కానిస్టేబుల్ ఫిర్యాదు చేయడం జరిగింది. తన పేరుతో తప్పుడు చర్యలకు పాల్పడ్డారని చిన్నా వాపోతూ ఫిర్యాదు చేయగా సీఐ కనకయ్య విచారణ జరిపారు. ఇందులో చిన్నా పాత్ర లేదని నిర్ధారించారు. దీంతో పోలీసుశాఖలో ఈ కానిస్టేబుళ్ల సస్పెన్షన్ వ్యవహారం జిల్లాలో చర్చనీయాంశంగా, గందరగోళంగా మారింది. పోలీసుశాఖలో ఇలా జరగడం సర్వసాధారణమైపోతోంది.

ఎక్సైజ్ దాడులు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 2 : మండలంలోని స్థానిక ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం సిబ్బందితో పాటు అచ్చంపేట సీఐ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో బుధవారం అచ్చంపేట శివారులో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల నేపథ్యంలో 10లీటర్ల నాటు సారా, ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. ఉప్పునుంతల మండలం దేవదారికుంట గ్రామానికి చెందిన సబావట్ మోహన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్సై సతీశ్‌కుమార్, ఎక్సైజ్ సిబ్బంది ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.